## పాఠం 11

# తన ప్రజలను నాశనం చేయడములో దేవునికి ఇష్టం లేకపోవడం

## (హోషేయ 11)

హోషేయ గ్రంథం ప్రత్యేకించి 11వ అధ్యాయం బదులు ఆశించని ప్రేమ కథను గురించి చెప్తుంది: దేవుడు ఇశ్రాయేలును ప్రేమించాడు, కాని అందుకు ప్రతిగా ఇశ్రాయేలు దేవుని ప్రేమించలేదు. ఇశ్రాయేలు పట్ల తన ప్రేమను గురించిన దేవుని మాటలు మరియు దేవుని విధానాలను ఇశ్రాయేలు తిరస్కరించడం అన్న విషయాలను హోషేయ 11 చెప్తుంది.

### ప్రియమైన కుమారుడు (11:1)

> 1ఇశ్రాయేలు బాలుడైయుండగా నేను అతని యెడల ప్రేమ కలిగి నా కుమారుని ఐగుప్తు దేశములోనుండి పిలిచితిని.

చరిత్రను మరోసారి చెప్పడంతో దేవుడు తన సందేశాన్ని ప్రారంభిస్తున్నాడు. దేవుడు ఇశ్రాయేలును "బాలుడని" చెప్తున్నాడు. "బాలుడు"కు హెబ్రీ పదం *na'ar* దీనర్థం "బాలుడు" లేదా "పిల్లవాడు." ఇది "నిస్సహాయతను, అజ్ఞాన దశను, పెద్దరికపు బాధ్యతలను మోయలేని నిస్సహాయతను సూచిస్తుంది."[1] దేవుడు మొదటిసారి తన ప్రజలను ఐగుప్తు నుండి విడిపించినప్పుడు దేవుడు ఇశ్రాయేలును "కుమారునిగా" పిలుస్తున్నాడు (11:1) (చూడండి నిర్గమాకాండం 4:22, 23). విమోచన తరువాత, సీనాయి పర్వతం వద్ద ఇశ్రాయేలు దేవుని ప్రజలయ్యారు (నిర్గమాకాండం 19:5, 6ఎ).

ఈ వాక్యానికి రెండు అర్థాలున్నాయి. దీన్ని మత్తయి 2:14, 15లో నెరవేరిన ప్రవచనముగా చూస్తున్నాము:

> అప్పుడతడు లేచి రాత్రివేళ శిశువును తల్లిని తోడుకొని, ఐగుప్తునకు వెళ్లి, ఐగుప్తులోనుండి "నా కుమారుని పిలచితిని" అని ప్రవక్త ద్వారా **ప్రభువు** సెలవిచ్చిన మాట నెరవేర్చబడునట్లు హేరోదు మరణము వరకు అక్కడనుండెను.

ఇందులోకి సారూప్యత ఎంతో అద్భుతంగా ఉంటుంది:

> ఇశ్రాయేలు చిన్నతనంలోనే ప్రత్యేకించబడ్డాడు ... ఫరోతో దేవుడు తన "జ్యేష్ఠకుమారునిగా" (నిర్గమకాండము 4:22ఎఫ్). ఇశ్రాయేలును వివరించాడు. దేవుని కాపుదలతో ఐగుప్తులో తలదాచుకుని, తన పిలుపు నిమిత్తం స్వదేశమునకు తిరిగి వెళ్లింది. అది బాధింపబడినను, శిశు వధ జరిగినను దాన్నినుండి అద్భుతంగా విమోచింపబడింది. శిశువైన క్రీస్తు కూడా బాధింపబడి విమోచింపబడ్డాడు.[2]

ఈ వచనంలోని మరో ఆశ్చర్యకర విషయమేమంటే, *కుమారుని* నీతిని బట్టి దేవుడు

ఇశ్రాయేలును ఐగుప్తు నుండి పిలువలేదని దేవుడు స్పష్టం చేస్తున్నాడు. ఛార్లెస్. యల్ ఫిన్‌బర్గ్ ఇలా వ్రాస్తున్నాడు – "దేవుని ప్రేమ ఎన్నడూ మనుష్యుని ఆధిక్యత లేదా మంచితనమును మీద ఆధారపడి ఉండదు."[3] దేవుడు తన కుమారుని తన ప్రేమ చొప్పుననే పిలిచాడు. దేవుని ప్రేమ, కృప, కనికరం దయను బట్టే ఇశ్రాయేలు ఆయన ప్రజలయ్యారు!

## తిరుగుబాటు కుమారుడు (11:2–4)

> [2]ప్రవక్తలు వారిని పిలిచినను, బయలు దేవతలకు వారు బలులనర్పించిరి; విగ్రహములకు ధూపము వేసిరి.

ఇశ్రాయేలు యొక్క ఆరంభం ఎంత ఘనముగా ఉన్నగాని, దేవుడు దాని యెడల ఎంతగా ప్రేమ చూపినగాని, కృతజ్ఞతలేని ఇశ్రాయేలు దేవుని నుండి తిరిగిపోయింది, ప్రవక్తలు "వారిని పిలిచిన కొలది" "వారు" (ఇశ్రాయేలు) బయలు దేవతలకు బలుల నర్పించారు. ఇశ్రాయేలీయులు దేవునినుండి వెనుదిరిగిపోయారు, ప్రవక్తల[4] మాట విననొల్లకపోయిరి. ఇశ్రాయేలు చరిత్ర ప్రజల విగ్రహారాధన "బయలు దేవతలకు బలులునర్పించడం," "విగ్రహములకు ధూపము వేయడం" తో నిండియుంది (11:2).

> [3]ఎఫ్రాయిమును చెయ్యి పట్టుకొని వానికి నడక నేర్పిన వాడను నేనే; వారిని కౌగలించుకొనిన వాడను నేనే. నేనే వారిని స్వస్థపరచినవాడనైనను ఆ సంగతి వారికి మనస్సున పట్టలేదు. [4]ఒకడు మనుష్యులను తోడుకొని పోవునట్లుగా స్నేహబంధములతో నేను వారిని బంధించి ఆకర్షించితిని; ఒకడు పశువుల మీదికి కాడిని తీసినట్లు నేను వారి కాడిని తీసి వారి యెదుట భోజనము పెట్టితిని.

ఎంతో బాధతో దేవుడు తాను చేసినది, ఇశ్రాయేలు ఎడల జరిగించినది చెప్తూ "నేను ఈ ప్రజలకు ఎంతో చేయగా వారు నానుండి ఎలా తిరిగిపోయారు?" అని అడుగుతున్నాడు. వెనక్కు తిరిగి చూసి ఇశ్రాయేలును బాలుడుగానున్నప్పుడు దేశమునకు "నడక నేర్పించాను" అని ఆయన అంటున్నాడు, తండ్రి తన కుమారుడ్ని భుజాలమీద ఎత్తుకున్న మాదిరిగా ఆయన వారిని ఎత్తుకొని, "వారిని స్వస్థపరిచాడు" (11:3). "ఒకడు మనుష్యుని తోడుకొని పోవునట్లుగా స్నేహబంధములతో నేను వారిని బంధించి ఆకర్షించితిని,"[5] వారు ఆయన సహాయాన్ని ఎరుగకున్నను వారికి ప్రేమతో సహాయంచేశాడు.[6] పశువుల మీద కాడిని తీసివేసినట్లు వారి మీదనుండి కాడిని తీసివేసి (బంధకాల నుండి విమోచించి) వారికి "భోజనము పెట్టితిని" (11:4). మరో మాటలో చెప్పాలంటే, వారు అన్ని విధాల అయోగ్యులని నిర్ధారణ అవుతున్నాగాని, కాలములన్నిటిలోను; దేవుడు వారిని ఆశీర్వదించాడు దేశం యొక్క ప్రతి అవసరతను ఆయన తీర్చాడు!

## అనంగీకార కుమారుడు (11:5–7)

> [5]ఐగుప్తు దేశమునకు వారు మరల దిగిపోరుగాని నన్ను విసర్జించినందున అష్షూరురాజు వారిమీద ప్రభుత్వము చేయును. [6]వారు చేయుచున్న యోచనలను బట్టి యుద్ధము వారి పట్టణములను ఆవరించును; అది వారి పట్టణపు గడియలు తీసి వారిని మ్రింగివేయును. [7]నన్ను విసర్జింపవలెనని నా జనులు తీర్మానము చేసికొనియున్నారు; మహోన్నతుని తట్టు

చూడవలెనని ప్రవక్తలు పిలిచినను చూచుటకు ఎవడును యత్నము చేయడు.

ఇశ్రాయేలును దేవుడు ఎంతగానో ప్రేమించి వారి నిమిత్తం ఎన్నో చేసినను వారు ఆయన యెడల ద్రోహులుగానే (11:2) ఉంటూ, ఆయన "వైపు తిరిగేందుకే వ్యతిరేకిస్తున్నారు" (11:5). వారి పాపమునకు ప్రతిఫలం వారు ఐగుప్తు నకు మరలావెళ్లడం కాదు (చెరను గురించి సొదాహరణంగా వాడబడింది) గాని అష్షూరునకు వెళ్లడం, వారు అష్షూరునకు చెరగా వెళ్లక ముందు వారి పట్టణములలో యుద్ధము కలుగుతుంది. "వారి పట్టణపు గడియలు తీసివేయబడతాయి"; యుద్ధము వారి పట్టణములను ఆవరించును. అది "వారిని మ్రింగి వేయును" లేదా చంపివేయును (11:6) అని దేవుడు చెప్తున్నాడు. ఎందుకు? వారు దేవుని మాటను అనుసరింపక తమ స్వంత "యోచనలను"; అనుసరించారు. ఏమి చేయాలన్న విషయమై వారు దేవుని (ఆయన ప్రవక్తల ద్వారా) అడుగలేదు.

భాధాకరంగా, దేవుడు ప్రేమించిన ప్రజలు ఆయన్నుండి వెనుదిరిగేందుకు నిశ్చయించుకున్నారు. మహోన్నతుని తట్టు తిరుగవలెనని ప్రవక్తలు పిలిచినను వారు వినలేదు. ఇశ్రాయేలు యెడలు మేలు జరిగించిన దేవున్ని వారు మహిమ పరచలేదు (11:7)! NASBలో నున్న వివరణ సరియైనదిగా కనబడుతుంది. ఆదిమ హెబ్రీ వివరణ గ్రహింప కష్టముగా ఉండుటచే ఇతర వివరణలు భిన్నంగా 11:7లో ఉంటాయి.

> మహోన్నతుని తట్టు చూడవలెనని వారిని పిలచినను, వారాయనను హెచ్చించరు (NIV).
>
> వారు మహోన్నతుని పిలచినను వారిని ఆయన చేరదీయడు [NRSV; క్రింద హెబ్రీ అర్థము అనిశ్చితము అని ఫుట్‌నోట్‌లో ఇయ్య బడింది].
>
> వారు బయలునకు మొఱ్ఱపెట్టినను వారిని అతడు లెక్క చేయడు (REB).
>
> వారేకముగా ... మొఱ్ఱపెట్టినను వారిని ఆయన లేవనెత్తడు (NAB).

బహుశా ప్రవక్త అతిశయోక్తిగా దీన్ని చెప్తుండవచ్చు. ఇశ్రాయేలులోని కొంతమంది దేవుని నిజముగా ఆరాధించారు, హోషేయ ఉత్తర రాజ్యంలోనే జీవించాడు.

### తండ్రి ప్రేమ (11:8, 9)

> 8ఎఫ్రాయిమూ, నేనెట్లు నిన్ను విడచిపెట్టుదును? ఇశ్రాయేలూ, నేను నిన్ను ఎట్లు విసర్జింతును? అద్మానువలె నిన్ను నేను ఎట్లు చేతును? సెబోయీమునకు చేసినట్లు నీకు ఎట్లు చేతును? నా మనస్సు మారినది, సహింపలేకుండా నా యంతరంగము మండుచున్నది. 9నా ఉగ్రతాగ్నినిబట్టి నాకు కలిగిన యోచనను నేను నెరవేర్చను; నేను మరల ఎఫ్రాయిమును లయపరచను, నేను మీ మధ్య పరిశుద్ధదేవుడను గాని మనుష్యుడను కాను, మిమ్మును దహించునంతగా నేను కోపింపను.

ఇశ్రాయేలులోని ఎవ్వరూ దేవున్ని ఆరాధించుట లేదని చెప్పిన తరువాత దేవుడు కన్నీళ్ళతో, అంటున్నట్లుగా "ఎఫ్రాయిమూ, నేనెట్లు నిన్ను విడిచిపెట్టుదును?" (11:8) అని దేవుడు అంటున్నాడు. ఇశ్రాయేలు పట్ల తన ప్రేమను గురించి దేవుడు నిర్దిష్ట వాక్యాన్ని ఇక్కడ ఇయ్యడం లేదు. తన ప్రజలును నాశనం చేయడం ఆయనకు ఇష్టం లేదు. వారిని వారి శత్రువుల చేతికి అప్పగించి సొదొమ, గొమొఱ్ఱాలతో పాటుగా నాశనం అయిన అద్మాను, సెబోయీము

పట్టణముల వలె ఎఫ్రాయీముకు జరిగించడం ఆయనకు ఇష్టంలేదు.[7] అటువంటి వినాశనం జరుగుతుందన్న ఆలోచనలే దేవుని హృదయాన్ని అంతరంగాన్ని మండించివేస్తుంది.

నిజానికి, "నేను మరల ఎఫ్రాయిమును లయపరచను, నా ఉగ్రతను చూపించను" అని దేవుడు చెప్తున్నాడు (11:9). తన మాటను స్థిరపరచుచు నేను మీ మధ్య "పరిశుద్ధ దేవుడను గాని మనుష్యుడను కాను" అని చేస్తున్నాడు. దీనర్థం ఏమంటే, దేవుడుగా ఆయన ఏమనుకున్నాడో అదే చేసాడు. ఇశ్రాయేలు మీదకు ఉగ్రతను రానియ్యను అన్నాడు.

"నా ఉగ్రతాగ్నిని నేను చూపను" అని దేవుడు చెప్తున్నప్పుడు, నేను మరల ఎఫ్రాయిమును లయపరచను. "మిమ్మును దహించునంతగా నేను కోపింపను," అని అన్నప్పుడు దేవుడు తనలోనే విభేదిస్తున్నాడా? హోషేయ గ్రంథం యొక్క స్థూల సందేశం దేవుడు ఇశ్రాయేలును నశింపజేయనున్నాడు. అయితే దేవుడు ఉత్తర రాజ్యాన్ని నశింపజేయునని మరియు నశింపకుండ జేయునని ఎలా చెప్తాడు? చివరకు ఇశ్రాయేలు నాశనను య్యేలా దేవుడు చేశాడు. ఎందుకు?

ఇశ్రాయేలునంతటిని నశింపజేయకుండా శేషమును సంరక్షించడం ద్వారా దేవుడు ఇశ్రాయేలు పట్ల తన ప్రేమను నెరవేర్చాడని ఒకరు చెప్పవచ్చు. దేశముగా ఉత్తరరాజ్యం నశించినా ఉత్తర రాజ్యపు గోత్రాల వారు కొంతమంది రక్షింపబడ్డారు. అంతేగాకుండా ఇశ్రాయేలు పట్ల దేవుని ప్రేమలో ప్రజలందరి పట్ల అనగా యూదాతో కలిపి అందరి యెడల ప్రేమ కనబడుతుంది. యూదా రక్షింపబడి చెరనుండి తిరిగి రావడంతో దేవుని ప్రజల పట్ల ఆయన ప్రేమ కనబడుతుంది.

బహుశా ఈ ప్రశ్నకు సరైన సమాధానం, *దేవుడు తాను చేయాలనుకున్న ప్రతిదాన్ని ఎల్లపుడు చేయడు!* ప్రజలందరు రక్షింపబడాలని దేవుడు కాంక్షిస్తున్నాడు (2 పేతురురు 3:9) అయితే అందరూ రక్షింపబడలేదు, ఎందుకు? (1) రక్షణ నొందాలా వద్దా అన్న నిర్ణయాధికారాన్ని ప్రజలకు ఇవ్వడం ద్వారా ఆయన ఒక పరిమితిని విధించుకున్నాడు. దాన్ని ఆయన దాటడు. (2) ఎందుకంటే దేవుడు పరిశుద్ధుడు పాపమున్న చోట ఆయనుండలేదు. (3) ఎందుకంటే, దేవుడు న్యాయవంతుడు పాపమును తప్పకుండా ఖండిస్తాడు. కాబట్టి దేవుని స్వభావం మరియు పరిమితులను బట్టి కొన్ని విషయాలను ఆయన చేయాలనుకున్నా వాటిని చేయడు. ఇశ్రాయేలును రక్షించాలని దేవుడు అనుకున్నా ఆయనలా చేయలేదు ఎందుకంటే ఆయన నీతి, ఆయన చిత్తము ఇశ్రాయేలు పాపస్వభావాన్ని పశ్చాత్తాపపడని మొండి తనాన్ని శిక్షించేలా చేసాయి.

## తిరిగివచ్చిన కుమారుడ్ని తండ్రి స్వాగతించడం (11:10, 11)

> 10వారు యెహోవా వెంబడి నడిచెదరు; సింహము గర్జించునట్లు ఆయన ఘోషించును, ఆయన ఘోషింపగా పశ్చిమ దిక్కున ఉన్న జనులు వణకుచు వత్తురు. 11వారు వణుకుచు పక్షులు ఎగురునట్లుగా ఐగుప్తు దేశములోనుండి వత్తురు; గువ్వలు ఎగురునట్లుగా అష్షూరు దేశములోనుండి ఎగిరివత్తురు; నేను వారిని తమ నివాసములలో కాపురముంతును; ఇదే యెహోవా వాక్కు.

తరువాతదిగా దేవుడు ఇశ్రాయేలు ఆయన యెడల నమ్మకముగా ఉండి, ఆయన చిత్తాన్ని జరిగించు సమయం గురించి మాట్లాడుతున్నాడు, "వారు యెహోవా వెంబడి నడిచెదరు"

(11:10) అని ఆయన చెప్తున్నాడు, ఛార్లెస్ యఫ్. క్రాఫ్ట్ ప్రకారం, దేవుని పిలుపును బట్టి వారు "సింహము *గర్జించినప్పుడు* సింహపు పిల్లలు పరుగెత్తుకొని సింహము వద్దకు వచ్చినట్లు లేదా గువ్వలు ఎగిరివచ్చినట్లుగా వస్తారు."[8] "వారు పశ్చిమ దిక్కునుండి వత్తురు" అనగా వారి పూర్వీకులు ఐగుప్తునుండి (పశ్చిమం) వచ్చినట్లుగా వీరును చెరనుండి తిరిగి వస్తారు. దేవుని పిలుపును విని "వణకుచు" "ఐగుప్తు దేశములే నుండి" "అష్షూరు దేశములో" నుండి వారు వస్తారు (11:11). తరువాతదిగా దేవుడు వారిని "వారి వారి నివాసములలో స్థిరపడేలా చేస్తాడు." ఈ పునురుద్ధరణ బహుశా బబులోను చెర తరువాత యూదా తిరిగి రావడమును సూచిస్తుండవచ్చు ఇందులో నున్న సమస్య ఏమంటే, ఉత్తర రాజ్యం ఎన్నడు చెరనుండి తిరిగి రాలేదు. ఉత్తరరాజ్యం తిరిగి వస్తుందని హోషేయ చెప్పగా అది ఎన్నడూ తిరిగి రాలేదు కాబట్టి పునరుద్ధరణ వాగ్దానం నెరవేరలేదు అని ఒకరు అనవచ్చు. ఈ ప్రవచనం నియమానుసారమైనది, ఆ నియమం నెరవేరలేదు.[9]

> [12]ఎఫ్రాయిము వారు అబద్ధములతో నన్ను ఆవరించియున్నారు; ఇశ్రాయేలువారు మోస క్రియలతో నన్ను ఆవరించియున్నారు; యూదా వారు నిరాటంకముగా దేవునిమీద తిరుగు బాటు చేయుదురు, నమ్మకమైన పరిశుద్ధ దేవుని మీద తిరుగబడుదురు.

హెబ్రీ బైబిలులో 11 వచనము అధ్యాయపు చివరి వచనముగా "ఇది ఇంగ్లీషు అనువాదాల్లోనే కనబడుతుంది."[10] NASBలో అధ్యాయం చివరలో ఒక విచారకర నోట్ కనబడుతుంది – భవిష్యత్తులో ఇశ్రాయేలు "యెహోవా వెంబడి నడిచినను" (11:10) – ప్రస్తుతం వారు "అబద్ధములు" మరియు "మాసములతో" నిండియున్నారు (11:12ఎ, బి). వారు ఒకరితో ఒకరు అమర్యాదగా ఉంటూ ఇతర దేవతలను రహస్యంగా పూజిస్తూ ఆయన్ను అనుసరిస్తునట్లు నటిస్తు దేవున్ని మోసం చేస్తున్నారు.

ఉత్తర రాజ్యం మాత్రమే పాపంతో నిండియుండలేదు, కానీ దక్షిణ రాజ్యం కూడా పాపంతో నిండియుంది. వారు దేవునికి – అవిధేయులై దేవునికి – "వ్యతిరేకంగా" "ఆయన మీద తిరుగు బాటు చేయువారు" (11:12సి). దేవుడు తన ప్రజల పాపాన్ని ఊరికే విడచిపెట్టలేదు.

ఈ వాక్యం దేవున్ని "పరిశుద్ధుడు" – అని చెప్తూ ముగించబడింది. ఆయన ఒక్కడే పరిశుద్ధుడు, విశ్వాస ఘాతకులైన తన ప్రజలకు "ఆయనే నమ్మకమైన వాడు" (11:12డి). దేవుని విశ్వాస్యతను బట్టి ఆయన వాగ్దానములు నెరవేర్చువాడనియు; చేస్తానన్న వాటిని చేయు వాడనియు అర్థమవుతుంది!

## అన్వయింపు
## హోషేయ 11

### తండ్రి పాత్ర (11:1–4)

ఈ రోజున అనేకమంది నమ్ముతున్న ఈ విషయం ప్రాచీన సంస్కృతుల నుండి వచ్చియుండవచ్చు: అదేమంటే, కుటుంబంలో తండ్రి కుటుంబాన్ని పోషించి, కాపాడినంత కాలం అతనికి పిల్లల్ని పెంచి వారి బాగోగులు చూసే భాధ్యత లేదని అనుకుంటారు, వారి ప్రకారం ఇది "స్త్రీ పని."

అయితే వాక్యాం తండ్రి గురించి చెప్తున్న మాటలలో ఇటువంటి అర్థం కనబడదు. ఉదాహరణకు, హోషేయ 11లో తండ్రిగా దేవుడు కనబడుతున్నాడు – ఆయన తన పిల్లలను ప్రేమించి, వారిని ప్రేమతో పిలచి, నడక నేర్పించి, వారిని భుజాలకెత్తుకుని, వారిని స్వస్థపరచి, ప్రేమలో నడిపించి, వారి భారాన్ని వహించి, వారికి భోజనం పెట్టే తండ్రిగా కనబడతున్నాడు. ఇది బాధ్యతారహితంగా ఉండి, పిల్లలను పెంచడంలో ఆసక్తి చూపని తండ్రిగా ఇది కనబడుతుందా? *దేవుడు తనను తాను ఈ విధమైన తండ్రిగా పోల్చుకుంటున్నాడంటే, దీనర్థం, ఇశ్రాయేలీయులు అటువంటి తండ్రి ఉన్నాడని గ్రహించి యుంటారు* – లేదా అటువంటి భావన అయినా వారిలో ఉండి యుండాలి.

అలాగే తండ్రులు పిల్లల పోషణలో పాల్గొనరన్న భావనను క్రొత్త నిబంధన కూడా ఇవ్వడం లేదు. “తండ్రులు” తమ పిల్లలను “క్రమశిక్షణలోను,” “దేవుని బోధనలోను పెంచాలని” (ఎఫెసీయులకు 6:4) వాక్యం చెప్తుంది. అలాగే తండ్రులు తమ పిల్లలను ప్రోత్సహించి, నడిపించే వారుగా వాక్యం పేర్కొంటుంది (1 థెస్సలొనీకయులకు 2:11).

పరమందున్న మన తండ్రి వలెనె ఉండేందుకు యత్నిస్తున్న తండ్రులను బట్టి దేవునికి వందనాలు! వారున్న ప్రాంతంలో మిగతా వారు ఎలా ఉన్నా, ప్రతి తండ్రి హోషేయ 11లో చిత్రీకరించిన తండ్రిలా ఉండేందుకు ప్రయత్నించాలి.

## “విడిచిపెట్టేందుకు” నిర్ణయించుకోవడం (11:7; KJV)

KJV ప్రకారం దేవుని ప్రజలు “దేవున్ని విడచిపెట్టేందుకే నిర్ణయించుకున్నారు,” అనగా వారు “వెనుదిరిగేందుకు నిశ్చయించుకున్నారు” (“వారు నా నుండి వెనుదిరిగిపోతున్నారు” అని NASB చెప్తుంది). ఈనాడు కొంతమంది క్రైస్తవులు అలాగే దేవుని నుండి వెనుదిరిగి పోయి వారు ఎక్కడి నుండి వచ్చారో అదే లోకములోకి వెళ్ళిపోతున్నారు, క్రీస్తునుండి వెనుదిరిగి పాపమునకు తిరిగిపోయిన వారు లోకంలో పడిపోతే వారు క్రైస్తవులు కాకముందు ఆత్మీయంగా ఎలా ఉన్నారో అంతకంటే అధ్వాన్నంగా తయారవుతారని గుర్తుంచుకోవాలి (2 పేతరు 2:20–22).

## “నేను దేవుడను మనుష్యుడను కాను” (11:9)

“నేను దేవుడను మనుష్యుడను కాను” అని దేవుడు చెప్తున్నప్పుడు, “మిమ్మును దహించునంతగా నేను కోపింపను” అని ఆయన చెప్తున్నాడు (11:9). అనగా ఆయనే మనుష్యుడయ్యుంటే, ఇశ్రాయేలు మీద పగతో నాశనం చేసుండేవాడు. దేవుని వలె మనుష్యులు క్షమించే విషయంలో అసమర్థులని వారి అర్థం.

ఈ సత్యం బైబిలు అందంతట కన్పిస్తుంది, ఇశ్రాయేలు ఐగుప్తునుండి విడుదలైనప్పుడు వారు మరలా మరలా పాపం చేయగా ఏ మనుష్యుడు వారిని క్షమించగలడు? దేవుని కుమారుడైన క్రీస్తును సిలువవేసినప్పుడు సిలువ వేసిన వారిని దేవుడు క్షమించిన విధంగా ఏ మనుష్యుడు క్షమించగలడు? దేవుడు పరిశుద్ధుడు, న్యాయవంతుడు అయిన విధంగానే ఆయన ప్రేమ, కనికరం, క్షమించే గుణం గలవాడు, క్షమించే విషయంలో దేవుడు వంటి మనుష్యుడు లేడు.

అన్ని విషయాల్లోనూ దేవుడు “దేవుడే మనుష్యుడు కాడు” అని గుర్తుంచుకోవాలి,

ఉదాహరణకు దేవునికి అన్ని విషయాలు తెలుసు కాబట్టి ఒక వ్యక్తి యొక్క ఉద్దేశాలను విమర్శించే సామర్థ్యం ఆయనకే ఉంది ప్రజలు ఎలా రక్షింపబడాలో నిర్ణయించేది దేవుడే.

దేవుని పిల్లలముగా మన పని ఏమంటే ఆయన్ను మన స్థాయికి తీసుకురావడం కాదుగాని ఆయన వలె మనం మారడం (ఎఫెసీయులకు 5:1). మనలను దేవుడు తన రూపంలో నిర్మించాడు, ఆయన్ను మన రూపంలోకి మనం తీసుకువచ్చే ప్రయత్నం చేయకూడదు, దేవుడు "దేవుడే మనుష్యుడు కాదు."

---

సూచనలు

[1]David Allan Hubbard, *Hosea: An Introduction and Commentary*, The Tyndale Old Testament Commentaries (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1989), 186-87. చూడండి ఆదికాండము 22:12; 1 సమూయేలు 1:24; 17:33; యిర్మీయా 1:6. [2]Derek Kidner, *The Message of Hosea: Love to the Loveless,* The Bible Speaks Today (Downer Grove, Ill.: Inter-Varsity Press, 1981), 101-2. [3]Charles L. Feinberg, *The Minor Prophets* (Chicago: Moody Press, 1990), 55. [4]NIV సెప్ట్యూజంటు వాక్యాన్నే చెప్తుంది: "నేను ఇశ్రాయేలును పిలచిన కొలది వారు ముందుకు వెళ్ళి పోయారు." దేవుని ప్రతి నిధులైన ప్రవక్తల నుండి తిరిగిపోవడమంటే, దేవుని నుండి తిరిగిపోవడమే. (Leon J. Wood, "Hosea," in *The Expositor's Bible Commentary*, vol. 7. *Daniel-Minor Prophets,* ed. Frank E. Gaebelein [Grand Rapids, Mich.: Regency Reference Library, Zondervan Publishing House, 1985], 213.) David Allan Hubbard మరో సూచననిస్తున్నాడు: ఈ వాక్యం బయల్పెయోరు (సంఖ్యాకాండము 25) సంఘటనను సూచిస్తుందనుకుంటే, మొదట "వారు" అన్న మాట మోయాబు కుమార్తెలను (లేదా కనానీయులు), "వారి" అన్న పదం ఇశ్రాయేలీయులను సూచిస్తుంది, "వారు" అన్న రెండవ పదం ఇశ్రాయేలువారిని, చివరిగా "వారు" (అన్న పదం దేవున్ని సూచిస్తుంది) "నన్ను" అని ఉండాలి. (Hubbard, 187.) [5]ఒకడు మనుష్యులను తోడుకొని పోవునట్లుగా (లాక్కుపోవడం, తోయడం కాదు) ... . దేవుడు వారిని ఆకర్షించేను. అటువంటి బంధము ఎద్దులను తోలుకెళ్ళడం కాదు గాని, పెద్దలు పిల్లలను నడిపించినట్లుగా కనబడుతుంది. (Feinberg, 56.) [6]దేవుడు వారి యెడల జరిగించినది వారికి "తెలియదు" అన్నది అలంకారమునకు సత్యమైనది. తనను ప్రేమించే తండ్రి తన కోసం ఏం చేశాడన్నది కుమారునికి తెలియదు. [7]చూడండి ఆదికాండము 10:19; 14:2, 8; ద్వితీయోపదేశకాండము 29:23. [8]గ్రంథకర్త ఇలా చెప్తున్నాడు, "ఇక్కడ హోషేయ ఇదివరకటి హెచ్చరికలను వాడుతున్నాడు (cf. 5:14; 7:11; 9:3) ఎందుకంటే వాటి ద్వారా మనుష్యులలోని మంచిని ఆయన వెలితీయనుద్దేశించాడు" (Charles F. Kraft, "The Book of Hosea," in *The Interpreter's One-Volume Commentary on the Bible*, ed. Charles M. Laymon [Nashville: Abingdon Press, 1971], 458). [9]ఈ వాక్యంలో మిగతా వాక్యముల లాగానే ప్రవక్త ఇశ్రాయేలు, యూదాలను కలపి చూస్తున్నాడు, ఒకదేశం శిక్షనొందితే అది యితర దేశాలకు, ప్రభావితం చూపిస్తుంది ఒకరి పునరుద్ధరణ ఇద్దరికి ఆశీర్వాదాన్నిస్తుంది ప్రిమిల్లేనియలు దీన్ని రాబోవు పెయ్యేళ్ళ రాజ్యముగా చెప్తారు. (Wood, 214.) ఇంకొందరు హోషేయ 11:11 సంఘంలో క్రీస్తు యేసుని మెస్సీయ రాజ్యంలో నెరవేరుతుందని చెప్తారు. (ఇక్కడ మెస్సీయ పర నెరవేర్పు కనబడుతుంది. Homer Hailey, *A Commentary on the Minor Prophets* [Grand Rapids, Mich.: Baker Book House, 1972], 175, and Paul T. Butler, *The Minor Prophets: The Prophets of the Decline-Obadiah, Joel, Jonah, Amos, Hosea*, Bible Study Textbook Series [Joplin, Mo.: College Press, 1968], 554.) [10]Butler, 554.